


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 2 మే 2025

పేజీలు 8


# మహిళల ఆర్థిక పురోగతే ప్రభుత్వ లక్ష్యం

-కట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన చమర్తి జగన్మోహన్ రాజు



**సుండుపల్లి, మేజర్ న్యూస్:** మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం సుండుపల్లి జడ్పీ హైస్కూల్ నందు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదుగుతూ, వాళ్ల ఎవరిపైన ఆధారపడకుండా ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే చంద్రబాబు

మిగతా 2లో

# శ్రమ చేద్దాం..శ్రమను గుర్తిద్దాం..శ్రమను గౌరవిద్దాం..

-ఈ మే డే రోజున ప్రతిభ పూనుదాం..!

**వీరబల్లి(మేజర్ న్యూస్):** ఓ చెమట చినుకా, నీ వెనుక కథలు ఎన్నో, ఓ కూలీ చేతులా, నీలో దేశ నిర్మాణం కన్నెంతో! పనికెళ్ళే నీ అడుగులు, పల్లె చప్పుడు లాంటివి, నీ శ్వాసలోనే మం చిదీ, భవిష్యత్తు మార్గదర్శనం. మనం ప్రతియేటా మే 1వ తేదీన మేడే లేదా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుం టామన్న విషయం తెలిసిందే. మేడే జరుపుకునేందుకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఆ రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన



గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం. కార్మిక దినోత్సవం మూలాలు పరిశీలిస్తే మనకు 19వ శతాబ్దంలో కనిపిసా యి. అప్పుడు అమెరికాలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాడారు. 1886, మే 1న దాదాపు 2 లక్షల మంది కార్మికులు 8 గంటల పనిదినాన్ని డిమాండ్ చేస్తూ భారీ సమ్మెకు దిగారు. అంతేకాకుండా చక్కటి పనివాతావరణాన్ని కల్పిం చడం, తక్కువ వేతనాలు, బాల కార్మికుల వంటి అంశాలపై కూడా పోరాటం చేశారు. అమెరికాలో ప్రారంభమైన ఈ ఉద్యమం అటు ఐరోపా దేశాలకు కూడా పాకింది. షికాగోలో హిసాత్మ కంగా మారింది. షికాగోలోని హేమార్కెట్ స్క్వేర్లో జరిగిన శాంతియుత సమావేశంలో బాంబు పేలడంతో ఈ ఘటన విషాదకరంగా మారింది. ఈ ఘటనలో పోలీసులు అటు సమ్మెలో

మిగతా 2లో

# పిడుగు పడి రెండు ఆవులు మృతి



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలం సోంపల్లి పంచాయతీ అడవినాయన చెరువుపల్లిలో బుధవారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి పిడుగు పడి భీమిశెట్టి మస్తానప్ప కు చెందిన రెండు ఆవులు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న వెటర్నరీ డాక్టర్ నివేదిత సంఘటన స్థలానికి మృతి చెందిన ఆవులకు పోస్ట్ మార్టం నిర్వహించారు. వాటి విలువ సుమారుగా లక్ష రూపాయలు ఉంటుందని రైతు మస్తానప్ప ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మాకు ఏదైనా సహాయం చేయాలని వేడుకున్నారు.

## లక్ష్మీనరసింహా స్వామి ఆశీస్సులు

# రాజంపేట ప్రజలపై ఉండాలి

-బ్రహ్మోత్సవాలకు చమర్తిని ఆహ్వానించిన నిర్వాహకులు



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట మండలం భువనగిరి పల్లిలో వెలసిన శ్రీభువనగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రాజంపేట ప్రజలపై ఉండాలని, ఆయన చల్లని దీవెనలతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా సంతోషంగా ఉండా లని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలకు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 10వ తేదీ నుండి 14 వరకు జరిగే బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, 13వ తేదీన కళ్యాణ మహోత్సవం ఉంటుందని కావున ప్రతి ఒక్కరు ఈ వేడుకలకు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ తప్పని సరిగా స్వామి వారి వేడుకలకు హాజరవుతానని, రాజంపేట కు మంచి పేరుతో పాటు ఆధ్యాత్మికత వచ్చేలా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పలువురు యువ నాయకులు పాల్గొన్నారు.

# ఏడాదైనా అన్నమయ్య డ్యాం నిర్మాణం జరగలేదు

- కాంక్రీట్ డ్యాం నిర్మాణానికి టెండర్లు పూర్తయిన వాటిని రద్దు చేశారు
- రాజంపేట వైసీపీ పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి ఏడదైనా రాజంపేట అన్నమయ్య డ్యాం నిర్మాణం గురించి ఇంతవరకు పట్టించుకోకపోవడం ఏమిటని రాజంపేట వైసిపి పార్లమెంట్ సభ్యులు ప్రతిరెడ్డి మిథున్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం రాజంపేట పట్టణం ఆర్ అండ్ బి బంగ్లాలో రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కొట్టుకుపోయిన అన్నమయ్య డ్యాం స్థానంలో కాంక్రీట్ డాం నిర్మాణానికి వైసిపి హయాంలోనే టెండర్లు పూర్తయ్యాయని కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చి ఏడదైనా దాని ఊసే పట్టించుకోకపోవడం ఏమిటని, అంతేకాక వైసీపీ హయాంలో జరిగిన టెండర్లను రద్దు చేయడం దారుణం అన్నారు. డ్యాం ఉన్నప్పుడు చాలా గ్రామాలకు తాగునీటికి, సాగునీటి సమస్య లేకుండా ఉండేదని ప్రస్తుతం ప్రాజెక్టు లేకపోవడంతో తాగునీటికీ సాగునీటికి రైతులు, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.

మిగతా 2లో

# అమరావతి శంకుస్థాపన పేరుతో వృథా ఖర్చులు

-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రానికి రాబోయే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తుతం రాష్ట్రంలోని పరిస్థితులు జీవన ఉపాధి లేక ప్రజలు అల్లాడుతుంటే వృధా ఖర్చు ప్రజలపై భారం పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. గురువారం మదన పల్లి రోడ్డు లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మీరు గతంలో అమరావతి శంకుస్థా పనకు రాష్ట్ర ప్రజల సమక్షంలో ఢిల్లీ కన్నా అందమైన రాజధాని నిర్మాణం ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతుందని మీరే చెప్పారు అని ఆరోజు శంకుస్థాపన చేసిన మీరు ఈరోజు మరోసారి శంకుస్థాపన చేయడం అవి తగు శోచనీయం అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు జీవన ఉపాధి కల్పించండి నిత్యవసర వస్తువులపైన ధరలు తగ్గించాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎల్లప్పుడూ మీరే ఉండరు అని ప్రజలు మీకు ఇచ్చిన సమయాన్ని వృధాచేయకుండా ప్రజలకు మేలు చేయాలన్నారు. విశాఖ

మిగతా 2లో



సూర్య

శుక్రవారం
2 మే 2025



## జిమ్‌కు నీటి శీతలీకరణ యంత్రం వితరణ

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని పవర్ జిమ్ కు వెటర్నరీ డా రవి కుమార్ నీటి శీతలీకరణ యంత్రం వితరణ చేశారు. ఈ సందర్భంగా పవర్ జిమ్ నిర్వాహకులు డా రవి కుమార్ వాధాన్యతకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేసవి తాపం దృష్ట్యా యంత్రం అందరికి. వినియోగపడాలని. వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రమ చేద్దాం..శ్రమను గుర్తిద్దాం..శ్రమను గౌరవిద్దాం..

**(మొదటి పేజీ తరువాయి)**ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక చేసేదిలేక ప్రభుత్వం దిగొచ్చి 1894లో కార్మిక దినోత్సవం ఏర్పాటు చేస్తూ ఆరోజు సెలవుదినంగా ప్రకటించింది. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్కు ప్ర భుత్వం అంగీకారం తెలిపింది.ఇక.. భారత్లో మొదటి సారిగా 1923 మే 1వ తేదీన కార్మిక దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మేడేను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప ఎటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్పీజీ) పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలుపెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేకసంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి.ఈ రోజును హిందీలో కామ్గర్ దిన్ అని, కన్నడలో కార్మికర దినచరనే అని, మరాఠీలో కన్గర్ దివస్ అని, బెంగాలీలో శ్రోమిక్ దిబోష్ అని పిలుస్తారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి 1919లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ ను స్థాపించారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను నెలకొల్పడంలో, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులను ప్రోత్సహించడంలో ఈ ఐఎల్ఓ కీలక పాత్ర పోషిస్తుంది.

# ఏడాదైనా అన్నమయ్య డ్యాం నిర్మాణం జరగలేదు

**(మొదటి పేజీ తరువాయి)**చంద్రబాబు నాయుడు డ్యాం పరిశీలనకు వచ్చినప్పుడు మరియు ఎన్నికల సమయంలో రాజంపేట ప్రచారానికి వచ్చినప్పుడు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్టు ను పున: నిర్మించి కాంక్రీట్ డ్యాం గా మారుస్తానని హామీ ఇచ్చారని వెనువెంటనే ఇచ్చిన హామీని చంద్రబాబు నాయుడు నిలబెట్టుకోవాలన్నారు. అమరావతి అంటే 12 13 గ్రామాలే కాదని రాష్ట్రం మొత్తం అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుకు ఉందని ఆయన గుర్తుపెట్టుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకే పార్టీ అమర్నాథ్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.





## మహిళల ఆర్థిక పురోగతే ప్రభుత్వ లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**లక్ష్యం అని, అందుకే కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, వారికి 90 రోజులు శిక్షణ అందించి సర్టిఫికెట్ అందజేస్తామనీ, తర్వాత కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వమే కుట్టు మిషన్ ఉచితంగా అందిస్తుందని, ప్రతి మహిళ గౌరవప్రదంగా ఆర్థికంగా ఎదగాలని ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు.

## పండ్ల తోటలకు ఇంకుడు గుంతలే ఆయువుపట్టు : ఏపీ డి నందకుమార్ రెడ్డి



**తంబళ్లపల్లె. మేజర్ న్యూస్:** ఉపాధి హామీ కరువు పనులలో భాగంగా పండ్ల తోటలలో తవ్వుతున్న ఇంకుడు గుంతలు భవిష్యత్తులో భూగర్భ జలాలు పెరిగి పండ్ల తోటలకు ఆయువుపట్టుగా నిలుస్తాయని ఏపీ డి నందకుమార్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన తంబళ్లపల్లె పంచాయతీ పరిధిలోని ఇట్నేనివారిపల్లె లో మామిడి పండ్ల తోటలో తవ్వుతున్న ఇంకుడు గుంతను పరిశీలించి బాగుందని ఏపీవో అంజనప్ప, క్షేత్ర సహాయకుడు రమేష్ ను ప్రశంసిస్తూ మండలంలో ఇదే స్ఫూర్తితో ఇంకుడు గుంతలు తవ్వించాలని ఏపీఓకు సూచించారు. అనంతరం కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో 25 ఇంకుడు గుంతలు చొప్పున తవ్వించాలని ఇందులో పండ్ల తోటల లో ప్రాధాన్యత నివ్వాలన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రతి ఉపాధి హామీ పని భూగర్భ జలాల పెంపుకే కేటాయించాలన్నారు. రైతులకు పండ్ల తోటల పెంపకం తో పాటు పశుగ్రాసం పెంపకానికి వారిలో అవగాహన పెంచాలన్నారు. క్షేత్ర సహాయకులు సమగ్ర సర్వే ద్వారా సచివాలయ అధికారులు, ప్రజా ప్రతినిధులు , రైతుల సూచనలతో పండ్ల తోటలు, పశుగ్రాస పెంపకానికి కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సుజాత,పుష్పకుమారి, భూదేవి, బాలగంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# బస్సు షెల్టర్ పనులను పరిశీలించిన ఎంపీ మిథున్ రెడ్డి

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ బైపాస్ నందు గారాలమడుగు గ్రామపంచాయతీ రెండు గ్రామపంచాయతీ సరిహద్దు నందు నిర్మిస్తున్న నూతన బస్సు షెల్టర్ ని పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పనులు పరిశీలించడం జరిగినది. బస్సు షెల్టర్ ఆధునికరణంగా నిర్మించవలెనని మరియు కావలసిన అన్ని నిధులు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటీ శ్రీనివాసులు రెడ్డి, గారాల మడుగు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కుమార్ రెడ్డి బోగా పార్థసారథి ,సుదర్శన్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, రాంబాబు, కొత్తపేట అనమల వెంకటేశు పలువురు వైసీపీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.

## అమరావతి శంకుస్థాపన పేరుతో వృధా ఖర్చులు

**(మొదటి పేజీ తరువాయి)** ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు పోలవరం ప్రాజెక్ట్ దృష్టి సారించి రాష్ట్రంలో రైతులకి వ్యవసాయం లేదు సామాన్య ప్రజలకి జీవనోపాధి లేదు వృధా ఖర్చు చేయకుండా ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలి అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకిస్తాన్ కు వెళ్లిపోండి అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.అయన హద్దులు మించి మాట్లాడుతున్నారున్నారు. చిరంజీవికి గతంలో రాజ్యసభ ఇచ్చి కేంద్ర మంత్రిగా ఆయనకు అవకాశం కల్పించింది అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీని పవన్ కళ్యాణ్ విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్, వైఎస్ ప్రెసిడెంట్ ఎస్. ఖదీర్, దర్బార్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, సెక్రటరీ రఫిక్, సుండుపల్లి మండల ఇన్చార్జ్ సల్మాన్ పాల్గొన్నారు.

## వైభవంగా సాయి ఆలయ వార్షికోత్సవం



**కలికిరి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రెడ్డి వారి పల్లి గ్రామంలో నిర్మించిన సాయిబాబా దేవాలయ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఘనంగా విశేష పూజలు, హెూమం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో నల్లారి లక్ష్మికర్ రెడ్డి, నల్లారి ఆనందరెడ్డి, నల్లారి చంద్ర రెడ్డి, ఆలయ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఉచిత ఫస్ట్ ఎయిడ్ క్యాంప్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని శ్రీ శ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా తిరుపతిలోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకోసం ఉచిత ఫస్ట్ఎయిడ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఈ క్యాంప్ నందు సుమారుగా 200 మందికి పైగా ఉచిత ఫస్ట్ ఎయిడ్ క్యాంపులు ఉపయోగించుకోవడం జరిగినదని దానితోపాటు ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగినదని తిరుపతిలోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారు తెలపడం జరిగినది అంతేకాకుండా వారి దగ్గర ఆరోగ్యశ్రీ ద్వారా ఎన్నో రకాల జబ్బులు నయం చేస్తామని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ తిరుపతికి సంకల్ప హాస్పిటల్కు వచ్చి చూపించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా హాస్పిటల్ లో ఒక్కొక్క జబ్బుకు ఒక్కొక్క వైద్యులు ఉన్నారని ఏ జబ్బుకైనా కూడా వైద్యం దొరుకుతుందని వారు తెలిపారు.

## కలికిరిలో ఘనంగా మేడే వేడుకలు



**కలికిరి మేజర్ న్యూస్:** మేడే వేడుకలను కలికిరి క్రాస్ రోడ్డులో హమాలీల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేడేని పురస్కరించుకుని కలికిరి హమాలి సంఘం నాయకుడు వెంకటరమణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి అమరులైన విప్లవ నాయకులకు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు చికాగో కాల్పుల్లో మరణించిన విప్లవకారుల గుర్తింపుగా మేడేని జరుపుకుని, ఎర్రజెండా ఎగురవేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం సభ్యులు ముస్తఫా, మహమ్మద్ రఫీ, టీ రెడ్డప్ప, ప్రసాద్, రవి, మోహన్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు శానిటైజర్ కిట్లు పంపిణీ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయములో గురువారం మేడే సందర్భంగా ములకలచెరువు పారిశుద్ధ్య కార్మికులకు తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి కల్పనా రెడ్డి శానిటైజర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు ఎనలేనివని, కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం కూటమి ప్రభుత్వం కచ్చితంగా ఇస్తుందని ప్రతి గ్రామానికి కార్మికులే ప్రధానమని మరియు ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవో హరినారాయణ, ఈవోపీఆర్డి మోహన ప్రతాప్, పంచాయతీ సెక్రటరీ ఆజాద్, సర్పంచ్ రహమత్ బి మరియు మండల అధికారులు, నాయకులు మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, జాన్ శీను, రమణప్ప, మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి మాతమ్మ విగ్రహ ప్రతిష్టా పూజలు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెదినేనికాలువ పంచాయితీ బట్రాజు గారిపల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం నుంచి మాతమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన బుక్కే నాగ రత్నమ్మ,శ్రీనివాసులు నాయక్ కుటుంబ సభ్యులు 13లక్షల రూపాయలు వెచ్చించి ఆలయ నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని మహాదేవ సుబ్బరాజు అమ్మవారి మూల విరాట్ ను,రమేష్ నాయక్ అమ్మవారి ఉత్సవ విగ్రహం ను ఆలయానికి వితరణ చేయగా పలువురు దాతలు ఆలయానికి వినియోగించిన వివిధ రకాల పరికరాలు అందజేసి తమ దాతృత్వాన్ని చాటు కున్నారని శ్రీనివాసులు నాయక్ తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా వేద పండితుల చే శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు హెూమాలు,పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం గణపతి పూజ, రక్ష ధారణ,యాగ శాల, కలశ స్థాపన, దీక్షా హెూమ పూజలు,రెండవ రోజు శనివారం ఉదయం పూజల అనంతరం చండీ హెూమం,మూడవ రోజు ఆదివారం యంత్ర ప్రతిష్ఠ చేసిన అనంతరం శ్రీ మాతమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట,హెూమాలు,శాంతి పౌష్టిక హెూమం, అమ్మవారి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట,ఆలయ శిఖర కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహ గ్రామోత్సవం వుంటుందని తెలిపారు. మూడు రోజులు సాయంత్రం సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలో హరికథ వుంటుందన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్న సంతర్పణ ,తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## రైల్వే కార్మికుల ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందలూరు యూనియన్ అధ్యక్షుడు కామ్రేడ్ గోపీనాథ్ మాట్లాడుతూ కార్మికుల నిత్యం సంస్థ అభివృద్ధి కోసం పాటు పడుతున్న యాజమాన్య సంస్థ మాత్రం లాభాల స్వీకరించడం మాత్రమే తెలుసు అని కార్మికుల కోసం అయిన వసతులు కల్పనలో వెనకడుగు వేస్తున్నాయి. యూనియన్ కార్యదర్శి కామ్రేడ్ విశ్వనాథ్ మాట్లాడుతూ రైల్వే కార్మికులు నిరంతరం సంస్థ అభివృద్ధి కృషి చేస్తున్న , రైల్వే అధికారులు మాత్రం కార్మికులను చిన్న చూపు చూస్తున్నారు అని అన్నారు. కార్మికుల వారి కుటుంబ సభ్యులకు సంబంధించి సౌకర్యాల కల్పనలో విఫలం అయిందని అన్నారు. కార్మికులు సంక్షేమమే సంస్థ సంక్షేమమని అధికారులు మరవకూడదన్నారు.




ఈ కార్యక్రమంలో కామ్రేడ్ లు సుధీర్, సందీప్, సిద్దయ్య, పిరయ్య మరియు కార్మికులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కస్తూరి దంపతులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వే కోడూరు పట్టణం నందు గురువారం నాడు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరుగుతూ ఉన్న చల్లని దీవెనల తల్లి లిశ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతరలి శుభ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాధ నాయుడు , డా"వరలక్ష్మి , ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , షర్మిల అదేవిధంగా జనసేన పార్టీ నాయకులు డా"యనమల భాస్కర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు ఆహ్వానం మేరకు స్వగృహం నందు ఏర్పాటు చేసినటువంటి విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.






## ప్రధాని సభకు తరలిన కూటమి నాయకులు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గములోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున రాష్ట్ర రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగే ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడుల బహిరంగ సభకు గురువారం సాయంత్రం నోడల్ ఆఫీసర్ ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ బయలుదేరింది. ఈ సందర్భంగా ప్రయాణికులకు భోజనం, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి కూటమి నాయకులు నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఉత్తమ రెడ్డి, రామలక్ష్మమ్మ, శ్రీనివాసులు, ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కానిస్టేబుల్ రాజేష్, సి సిలు రమణ, కత్తి నరసింహులు, ఏఎన్ఎం రెడ్డమ్మ. పెద్దమండెం మండలం నుండి నాగూరు విశ్వనాథ్ రెడ్డి, నాగేష్ రెడ్డి, గంగాధర్ కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## సీనియర్ నాయకులు అన్వర్ బాషాకు అండగా నిలిచిన తెదేపా

### - సీఎం సహాయ నిధి ద్వారా 1.50 లక్షలు మంజూరు
### - చెక్కును అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం సీనియర్ నాయకులు అన్వర్ బాషాకు పార్టీ అండగా నిలిచింది. గతంలో అనారోగ్యం కారణంగా బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చికిత్స చేయించుకున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పార్టీ అధిష్టానం సీఎం సహాయనిధి ద్వారా అన్వర్ బాషాకు రూ. 1.50 లక్షలు మంజూరు చేసింది. గురువారం చెక్కును ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్వర్ బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వీరవిధేయుడిగా పనిచేసి అన్వర్ బాషా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఆయనకు పార్టీ అధిష్టానం అండగా నిలవడం శుభపరిణామమన్నారు. అనంతరం అన్వర్ బాషా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మా కుటుంబానికి అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఆపదలో ఉన్న నాయకులు,కార్యకర్తలకు ఆదుకోవడంలో టిడిపి ముందు ఉంటుందన్నారు. తనకు తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని అభిమానమని పదవి వచ్చినా,రాకపోయినా తుది శ్వాస వరకు తెలుగుదేశం పార్టీ వెంటే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. ఆపద కాలంలో తనకు మద్దతునిచ్చిన పార్టీ నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ చౌదరి,మాకినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి మాజీ సీఎం వై.ఎస్.జగన్

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి – వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఘనంగా కార్మికుల దినోత్సవం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మేడే స్ఫూర్తికి,ప్రపంచ కార్మిక లోక త్యాగాలకు మనమందించే ఘననివాళి అని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే శ్రామికుల నిర్వచనం ఉందని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీలోని వై అంటే యువజన,ఎస్ అంటే శ్రామికులు,ఆర్ అంటే రైతులు అని అర్థమని తెలిపారు.మే డే సందర్భంగా మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మికులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.మే డే వేడుకల సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్మికుల చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ముందుగా కార్మికులందరికీ నిస్సార్ అహమ్మద్ శుభాకాంక్షలు తెలిపారు.శ్రామికులందరి పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా తోడుగా ఉంటుందని,జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం కార్మికులకు అధిక ప్రాదాన్యతనిచ్చిందని గుర్తుచేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రామికులకు అండగా ఉంటుందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్మికుల పక్షాన నిలవడం జరిగింది గుర్తుచేశారు.చేనేత కార్మికులకు ప్రతి ఏటా నేతన్న నేస్తం కింద రూ.24 వేలు ఇవ్వడం జరిగిందన్నారు.ఆర్టీసి కార్మికులకు భద్రతా కల్పిస్తూ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. శ్రామికుల,పరిశ్రమలు తదితర రంగాల్లో పనిచేసే కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని,వారి త్యాగం అసామాన్యమైనదని తెలిపారు.చారిత్రాత్మక మే డే ఆవిర్భావ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకుని వారి త్యాగాలకు అమరులైన వారికి ఘన నివాళులర్పించారు.మేడే స్ఫూర్తితో రాష్ట్రంలోని శ్రామికుల హక్కులను కాపాడుతూ నాటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు.జగన్మోహన్ రెడ్డి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర మహిళా కార్యదర్శి బీరంగి రేవతి,కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక కార్మికుల దినోత్సవం

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కితాబు – పంచాయతీ కార్మికులు దుస్తులు పంపిణీ



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కార్మికుల దినోత్సవాన్ని మదనపల్లి మండలం,కురవంక పంచాయతీలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది.మే డే సందర్భంగా కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కార్మికులకు వస్త్రాలను,షూస్ మరియు గ్లౌజులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ ఈ భారతదేశంలో వారి రక్తాన్ని స్వేదంగా మార్చి అవరోధాలను అభివృద్ధికి మెట్లుగా మారుస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కురవంక పంచాయితీ పరిధిలో శానిటేషన్,నీటి,విద్యుత్ సమస్యలు రాకుండా ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చూస్తున్నామంటే పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల శ్రమ ఎంతో ఉందని,అలాంటి కార్మికులు మన కుటుంబమని పేర్కొన్నారు.అలాగే ఒక కురవంక పంచాయతీనందే కాకుండా మదనపల్లి నియోజ కవర్గంలో దేశంలో కార్మికులందరూ వారి రక్తమాంసాలను పణంగా పెట్టి అందరికీ సేవలు అందిస్తున్నారని, అలాంటి కార్మికుల దినోత్సవం నాడు కార్మికులకు కొత్త వస్త్రాలను,షూలు మరియు గ్లౌజులను వారికి అందించడం చాలా సంతోషకరమని,అలాగే హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయ గీతిక,శ్రమజీవుల సంఘటిత శక్తికి ప్రతీక కార్మికుల దినోత్సవమని పేర్కొన్నారు.కావున అందరూ కార్మికులను గౌరవించి,కార్మికుల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఒక పండుగలాగా జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కురవంక పంచాయతీ సెక్రటరీ షబానా,ఉప సర్పంచ్ నాగరాజ,వార్డు మెంబర్ కృష్ణమూర్తి,కురవంక సచివాలయం స్టాఫ్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

## 3 కోట్ల 20 లక్షలు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ

ఎంపీడివో పి. వరప్రసాద్



**రాజంపేట ,మేజర్న్యూస్:** రాజంపేట మండలంలోని ఒకటవ తారీఖు తెల్లవారకముందు మండలంలోని పెన్షన్ లబ్ధిదారు లకు ఎన్టీఆర్ భరోసా లభిస్తుందని సీఈవో ఓబులమ్మ. ఎంపీటీవో పీ. వరప్రసాద్ తెలియజేశారు. పింఛన్ల పంపిణీ ముగిసిన అనంతరం ఆయన కార్యాలయంలో సీఈఓ ఓబులమ్మ. ఎంపీటీవో పి. వరప్రసాద్ వాళ్లు మాట్లాడుతూ గురువారం నెల నెల ఒకటవ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మండలంలోని లబ్ధిదారులకు దాదాపు మూడు కోట్ల 20 లక్షలు డబ్బులు ప్రతి నెల వాళ్ల ఇంటి వద్దకె వెళ్లి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని సీఈవో ఓవులమ్మ.ఎంపీడీవో పి. వరప్రసాద్ తెలియజేశారు సచివాలయం సిబ్బంది లబ్ధిదారులుపాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న పెన్షన్లు

– పెన్షన్ల పంపిణీలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష



**రాయచోటిరూరల్, మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన క్రమం తప్పకుండా అందిస్తున్న సామాజిక పెన్షన్లు గ్రామీణ ప్రాంత నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష అన్నారు. మేడే సందర్భంగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాయచోటి పట్టణంలోని 28,29 వార్డుల్లో సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు సామాజిక. పింఛన్లను 3 వేల నుండి 4 వేలకు పెంచడమే కాకుండా ప్రతి నెల ఒకటో తేదీన ఇండ్లకు వెళ్లి పింఛన్లను అందజేస్తున్నడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారని చెప్పారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గత ప్రభుత్వంలో గాడి తప్పిన ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు లాగా చంద్రబాబు ప్రజా రంజకమైన పాలననుప్రజలకుఅందిస్తున్నారని చెప్పారు. అలాగే గత ప్రభుత్వంలో రాష్ట్రం నుండి వెళ్లిపోయిన కంపెనీలను తిరిగి తీసుకొచ్చి నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోం దన్నారు. అలాగే చంద్రబాబు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను కూడా ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ పేద ప్రజలకు కొండంత భరోసా ఇస్తున్నారని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం పథకాన్ని,మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.గత ప్రభుత్వంలో ఆగిపోయిన రాష్ట్ర రాజధాని అమరావతికి ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగిజీవంపోస్తూపోలవరంప్రాజెక్టు నిర్మాణాలనుపరుగులుతీయిస్తున్నారని కొనియాడారు. మైనార్టీలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వంతెలుగుదేశంప్రభుత్వమేనని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, పింఛన్ దారులు పాల్గొన్నారు.

# మిట్స్ విద్యార్థి పరిశోధనకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు

– ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజైనులో ప్రచురణ – అభినందించిన కరస్పాండెంట్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎస్.మొహమ్మద్ బాషా ఎలక్ట్రిక్ వాహనాలు యొక్క బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అనే అంశంపై పరిశోధనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎలక్ట్రికల్ ఇండియా మ్యాగజిన్ లో ప్రచురించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీస్) ప్రపంచవ్యాప్తంగా వేగంగా ప్రాచుర్యం పొందుతున్న నేపథ్యంలో వివిధ మ్యాను ఫ్యాక్చరింగ్ సెల్స్‌తో కూడిన బ్యాటరీ ప్యాక్లను సమర్థవంతంగా నిర్వహించడం,పాతవైన లేదా వాడిన బ్యాట్రీలో తేడా ఉన్న సెల్స్‌ను ఒకే బ్యాటరీ ప్యాక్‌లో కలిపితే,మొత్తం పనితీరు తగ్గిపోయే అవకాశంతోపాటు,విద్యుత్ వినియోగ సామర్థ్యం తగ్గి,భద్రతాపరమైన ప్రమాదాలు ఏర్పడవచ్చునన్నారు.ఇలాంటి మిశ్రమ వయస్సు సెల్స్ చార్జింగ్ సామర్థ్యం మరియు పాడయిన స్థాయిలలో తేడాలు చూపుతూ,వోల్టేజ్ వేడి పంపిణీలో అసమతుల్యతను కలిగిస్తాయి.దీని వల్ల బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (బీఎంఎస్) పనితీరును సమర్ధవంతంగా నియంత్రించడం కష్టమవుతుంది.కాల్మాన్ ఫిల్టర్లు మరియు మెషీన్ లెర్నింగ్ మోడల్స్ వంటి ఆధునిక ఆల్గోరిథంలను రియల్‌టైమ్‌లో గల అసమతుల్యతను గుర్తించి సరిచేయడానికి ఉపయోగిస్తున్నారు.విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ ట్విన్లు,మాడ్యులర్ కంట్రోల్ మరియు అడాప్టివ్ బ్యాలెన్సింగ్ సర్క్యూట్లు వంటి టెక్నాలజీలు బ్యాటరీల జీవితకాలాన్ని పెంచే దిశగా ముఖ్యపాత్ర పోషితున్నాయని,విభిన్న వయస్సుల సెల్స్‌లో ఒకే రకమైన పనితీరునునిర్ధారించడంద్వారాబ్యాటరీజీవితం గణనీయంగా పెరిగి,నిర్వహణ ఖర్చులు తగ్గుతా యన్నారు.ఈవి వినియోగం పెరుగుతున్న తరుణంలో, తెలివైన బ్యాటరీ నిర్వహణ,బ్యాటరీను మించిన ప్రాముఖ్యతను సంతరించుకుంటోందన్నారు.పరిశోధనకు సహకరించిన కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీనివాస్ మరియు మొహమ్మద్ బాషను కళాశాల కరెస్పొండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలియజేశారు.

# ఏకిలను బిసిలో చేర్చిన ఘనత దివంగత వైఎస్ఆర్ కే దక్కుతుంది



## గత జగన్ ప్రభుత్వంలో బలహీన,బడుగు వర్గాలకు పెద్దపీట - పాలెంగడ్డకపాపన్నగారిపల్లెలో ఏకిల నాయుడు కుటుంబాలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఏకిల కులస్తులను బిసి లో చేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే చెందుతుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామం పాలెంగడ్డ పాపన్నగారిపల్లెలో వైఎస్ఆర్ సిపి నాయకుడు ఉమా మహేశ్వర నాయుడు బామర్ది మహేష్ నాయుడు ఇచ్చిన విందులో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణు వర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు గొర్ల రమేష్ రెడ్డి,యువనేత గొర్ల అనిరుధ్ రెడ్డి లతో కలసిశ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకిల నాయుడుల కుటుంబాలతో శ్రీకాంత్ రెడ్డి మమేక మయ్యారు.గత జగన్ ప్రభుత్వంలో బలహీన, బడుగు వర్గాలకు పెద్దపీటవేశారని శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఏకిల నాయుడుల కుటుంబాలు గుర్తుకు చేసుకున్నారు.బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని మాజీ సీఎం జగన్ నిరూపించారని, వైఎస్ఆర్ చేయూత, నేతన్న నేస్తం,రజకులు,టైలర్లు,నాయీ బ్రాహ్మణులు,ఆటో వాలా లకు ఆర్థిక సహాయం, అమ్మఒడి తదితర ఎన్నో పథకాల ను అందించారని పాలెంగడ్డ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట గుర్తుకు చేసుకున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కరవు ఏర్పడిందని, వ్యవసాయ కూలీ పనులు సైతం దొరక్క ఇబ్బందులు పడుచున్నామని, వేరుశనగ తదితర పంటలు నష్టపోయినా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నుంచి ఎటువంటి ఇన్స్యూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీలు అందలేదని, పాల రేట్లను బాగా తగ్గించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో పంటలు నష్టపోతే ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం అందేదని, ఆ పరిస్థితులు ఇప్పుడు లేవని,కూటమి ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమం పథకం అందడం లేదని ప్రజలు శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిపి కలకడ నాగిరెడ్డి, వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, వాసుదేవ రెడ్డి, నరసింహా రెడ్డి, నాగయ్య నాయుడు, కొండయ్య నాయుడు,చక్రూ నాయుడు, రెడ్డెప్ప, కొండయ్య, చిన్న నాగయ్య, నరసింహులు, లోకనాథ, నాగరాజ, ప్రసాద్, ఈశ్వరయ్య, అమరేంద్ర, వీరమల్లు, కిషోర్ రెడ్డి, మహేశ్వర, శంకరయ్య నాయుడు,కోట ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి



- అన్ని మతాలకు దేవాలయాలు ఎపి ఎన్జీవో హోమ్
- పెండింగ్ లో ఉన్న డిఎలను విడుదల చేయాలి
- కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి
- మెడికల్లో తీసివేసిన ఉద్యోగులను వెంటనే తీసుకోవాలి
- ఎపిఎన్ జి జి ఓస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట శివారెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** 2023 జూలై నుంచి పిఆర్సి రావాల్సి ఉందని, వెంటనే పిఆర్సిని అమలు చేయాలని ఎపిఎన్ జి జి ఓస్ రాష్ట్ర అధ్యక్షులు కర్నాటి వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు రాయచోటి పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎపిఎన్ జి జి ఓస్ హోమ్ లో నూతనంగా నిర్మించిన కార్యాలయ భవనం, గెస్ట్ రూములను ఆయన ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాలు ఎపిఎన్ జిజిఓస్ రాయచోటి తాలూకా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, తాలూకా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వెంకట శివారెడ్డి మాట్లాడుతూ ఎపిఎన్ జిజి ఓస్ హోమ్‌లో నూతనంగా నిర్మించిన కార్యాలయ భవనం, గెస్ట్ రూములను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎపిఎన్ జిజి ఓస్ హోమ్ లు అన్ని మతాలకు దేవాలయాలు లాంటి వన్నారు. 74 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఎపిఎన్ జి వో 1947లో ఉద్భవించిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు కనివిని ఎరుగని రీతిలో నష్టపోయారన్నారు. రివర్స్ పిఆర్సి తీసుకునే పరిస్థితులు వచ్చా యన్నారు. గత ప్రభుత్వంలో జీతాలు కూడా 1వ తేదీన వచ్చేవి కావని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో జీతాలు 1వ తేదీన వస్తున్నాయన్నారు. అదే విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండామెడికల్‌డిపార్టుమెంటులోతీసివేసిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక ముఖ్యంగా గత ప్రభుత్వంలో పిఆర్సి కమిషన్ రాజీనామా చేసి వెళ్లడంతో ఇంత వరకు పిఆర్సి కమిషన్ ను ఏర్పాటు చేయలేదన్నారు. ఈ విషయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎపిఎన్ జిజి ఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల పర్తి విద్యా సాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 3600 మంది ఉద్యోగులపై కేసులు పెట్టారని ఈ విషయాన్ని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి రివ్యూ చేసి కేసులు ఎత్తివేయాలని కోరడం జరిగిందన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న 3 డిఎలను వెంటనే విడుదల చేయాలని, కనీసం ఈ మాసంలో అయిన ఒక్క డిఎను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి ఉద్యోగి సాయంత్రం 5 గంటలు దాటితే ఇంటికి వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అది సాధ్యం కాలేదన్నా రు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కాస్త ఆలస్యం అయిన ఉద్యోగులు పనిచేసి వెళ్తారని ఆయన స్పష్టం చేశారు. శని, ఆదివారాల్లో కూడా ఉద్యోగులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఎఫ్ ఆర్ఎస్ సిస్టం కొన్ని డిపార్టుమెంటులకు బాగానే ఉన్న పీల్డ్ పై పనిచేసే వారికి చాలా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఎఫ్ ఆర్ఎస్ ను పీల్డ్ పై ఉద్యోగాలు చేసే వారికి మినహాయింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రతి డిపార్టుమెంటులో రిక్రూట్మెంట్ జరగక చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్ జి జి ఓస్ రాష్ట్ర సహ అధ్యక్షులుదస్తగిరిరెడ్డి, ఎపిఎన్‌జిజిఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ యాదవ్, ఎపిఎన్ జి జి ఓస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీశ్వర్ రావు, ఎపిఎన్ జి జి ఓస్ రాష్ట్ర సెక్రటరీలు రంజిత్ కుమార్ నాయుడు, ఎస్.బి. విరామ్ ప్రసాద్, ఎంవి క్రిష్ణారెడ్డి, ఉమ్మడి కడప జిల్లా ఎపిఎన్ జిజి ఓస్ కార్యదర్శి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధి చేద్దాం



## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**కలికిరి మేజర్ న్యూస్:** ప్రభుత్వ వైద్యశాలను కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కలికిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ వారు సర్వసభ్య సమావేశము ను పీలేరు శాసనసభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులైన డాక్టర్ టి వెంకటరమణారెడ్డి, యల్ మహమ్మద్ అస్లాం, కే గీత, కలికిరి ఈవో జి అశోక్, కలికిరి ఎంపీడీవో పి భానుమూర్తి మరియు కన్వీనర్ డాక్టర్ వై పవన్ కుమార్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కలికిరి 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రికి అప్గ్రేడ్ చేయడానికి కృషి చేస్తానన్నారు. కలికిరి ఆసుపత్రికి కావలసిన పరికరాలు సమకూ రుస్తానని చెప్పారు. ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ ద్వారా ఆసుపత్రుల ర్యాంకింగ్లో కలికిరి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రస్థాయిలో మూడో స్థానం రావడానికి కారణమైన ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. అందరూ టీం వర్క్ తో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ డెలివరీ రేటు పెంచాలని సూచించారు. నూతన భవనం వీలైనంత తొందరగా పూర్తి చేస్తామని ఏపీ హెచ్ ఎమ్ ఐడిసిడి ఈ కరీముల్లా చెప్పారు. ఎండిఓ, ఈవో మరియు సర్పంచ్ ఆస్పత్రి ఆవరణలో ఉన్న డ్రైనేజ్ సిస్టం ని బాగు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ వై పవన్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లో ఆసుపత్రిలో స్పెషలిస్ట్ సేవలు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యంగా గర్భవతులకి చిన్నపిల్లలకి మరియు జనరల్ సర్జరీ కేసులకి పీలేరుకి వెళ్లాల్సిన అవసరం లేదని చెప్పారు. కొత్తగా ఫిజియోథెరపిస్టు అందుబాటులోకి వచ్చారని, ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కిరణ్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ సిమ్రాన్, డాక్టర్ అన్వేష్ ఇంచార్జ్ హెడ్ నర్స్ వనజమ్మ, ఆసుపత్రి సిబ్బంది మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సిద్ధవటంలో ఘనంగా మే డే వేడుకలు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం ఆర్ టి యు యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సిద్ధవటం బస్టాండ్‌లో వారు కార్మిక జెండాను ఆవిష్కరణ చేసి మే డే శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కొండయ్య హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిగా ఇమామ్ కాసిం. జిల్లా ట్రెజరీ వెంకటసుబ్బయ్య. సంటయ్య. భాష తదితరులు పాల్గొన్నారు.



## పడకేసిన పారిశుధ్యం : పట్టించుకోని అధికారులు

### అదే వాసనకు అలవాటు పడ్డ తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని కచ్చితంగా ప్రతినెలా మూడవ శనివారం అందరూ పాటించాలని పరిస రాలు ఎక్కడా కూడా అపరిశుభ్రత ఉండకూ డదని తెలియజేస్తూ ఉంటే మండలం లోని వీరబల్లి తహసీల్దార్ కార్యాలయం అందుకు మినహాయింపే అని చెప్పుకోవాలి. వీరబల్లి తాసిల్దార్ కార్యాలయ అధికారులకు మాత్రం ఆ విషయం వారికి సరిగా అర్థమైనట్లుగా లేదు. ముఖ్యంగా మండల మెజిస్ట్రేట్ కార్యాలయమైన తహశీల్దార్ కార్యాలయం ముఖ్యంగా వెనక భాగం అపరిశుభ్రతకు నిలయంగా ఉంది అందులో పనిచేసే కార్యాలయం దేవాల యంలాంటిది ఎప్పుడూ కూడా కార్యాలయం లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం వారికి ఉంటుంది కానీ ఇక్కడ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రాబోయే మూడవ శనివారం అయినా సరే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రభుత్వం ఆదేశానుసారం మూడవ శనివారం కచ్చితంగా పాటించి వారి కార్యాలయ పరిశుభ్రతకి ప్రాముఖ్యం ఇవ్వాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పై అధికారులు చొరవ తీసుకొని మండలంలోని ప్రతి కార్యాలయం చుట్టూ అపరిశుభ్రత తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా మండల ప్రజలు తెలుపుతున్నారు.



## బీఎస్పీ పోరాట ఫలితమే బీసీ కులగణనకు కేంద్రం ఆమోదం

– జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బీఎస్పీ పోరాట ఫలితంగానే బీసీ కులగణనకు కేంద్రం ఆమోదం తెలిపిందని బహుజన్ సమాజ్ పార్టీ అన్నమయ్య జిల్లా మీడియా కో–ఆర్డినేటర్ ఏఎం ఫణి వర్మ తెలిపారు. గురువారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు మదనపల్లి నియోజకవర్గంలో బీసీ కులగణన ఆమోదంపై సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ అంశంపై బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ మాయావతి అనేక కార్యక్రమాలు చేశారన్నారు. అదేవిధంగా ఏపీలో కూడా రాష్ట్ర నాయకత్వం ఎన్నో ధర్నాలు కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర కాబినెట్ కులగణన చేయాలని ఆమోదించడం బహుజన్ సమాజ్ పార్టీ విజయమేనని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా బీఎస్పీఅన్నమయ్యజిల్లానాయకులు, కార్యకర్తలుమహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేద్దాం

– ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ మామిళ్ళ వెంకటాచలపతి





**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేద్దామని అన్నమయ్య జిల్లా ప్రజానాట్య మండలి కన్వీనర్ మామిళ్ళ వెంకటాచలపతి పిలుపు నిచ్చారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దతిప్పసముద్రం మండలం ఉప్పరవాండ్లపల్లి,రాపూరువార్లపల్లి పంచాయతీలలో వెంకటాచలపతి ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మే డే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడి చేస్తోందని విమర్శించారు. తమ హక్కుల కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే



**బి.కొత్తకోట మేజర్‌న్యూస్ :** 139 ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను తంబళ్ళపల్లి నియోజకవర్గం బి .కొత్తకోటలో దిగువ బస్టాండ్ నందు ఏఐటీయూసీ జెండా నుఎగరవేసి మేడేను కార్మికులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి తంబళ్ళపల్లి నియోజకవర్గం అధ్యక్షులు బి వేణుగోపాల్ రెడ్డి ఏఐటియుసి అన్నమయ్య జిల్లా డిప్యూటీ సెక్రటరీ ఎస్ సలీం భాష పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కార్మికుల,పేదల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని "మేడే స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమ కార్యాచరణ దిశగా జరుపుకోవాలని 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు. అమెరికాలో మాత్రం ప్రస్తుతం దీన్ని 'లాయల్టీ డే'గా వ్యవహరిస్తున్నారు. చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా పాటిస్తారు. ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటు చేసుకున్నాయి. 1890, మే 1న బ్రిటన్‌లోని హైడ్ పార్క్‌లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. ఆపై ప్రపంచవ్యాప్తంగా మే డే స్వరూపం మారుతూ వచ్చింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు రామాంజనేయులు గఫూర్ కే బాలకృష్ణ విమల శివశంకర్ చౌడప్ప సీనియర్ నాయకులు సమీవుల్లా బాబు ఎండి షఫీ లక్ష్మన్న బాబాజాన్ షఫీ సద్దాం జె గోపాల్ సాదిక్ బాలు కలందర్ ఖాదర్‌వలీఆదిభాషనర్సింహులునసీబ్ భాష ఆటో సంఘం నాయకులు అన్నికార్మికసంఘాలనాయకులుకార్మికులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా 139వ "మే" "డే" వేడుకలు

**బి.కొత్తకోట మేజర్‌న్యూస్ :** ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన "మే డే"ను బుధవారం బి.కొత్తకోట పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పీటీయం రోడ్డులోని జెండా దిమ్మె వద్ద లిభవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు డి.వేమ నారాయణ ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మే డే అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. మేడే వర్ధిల్లాలని, ప్రపంచ కార్మికులారా! ఏకం కండని, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ, ఎర్రజెండా వర్ధిల్లాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూబీ మే డే చరిత్రను వివరించి,మే డే అమర వీరుల త్యాగధనుల స్ఫూర్తితో, తమ హక్కుల సాధన కోసం,కార్మిక వ్యతిరేక విధానాలవలంబిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గపు కార్యదర్శి యస్.మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు



యస్.బషీర్ ఖాన్, ఏఐటీయూసీ మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎస్.తంబయ్యశెట్టి,జి.రఘునాథ్ లు, ఏఐటీ యూసీ అనుబంధ కార్మిక సంఘాలనాయకులు,ఎం.అష్రఫ్అల్లీ,జీ.నారాయణస్వామి, రామాంజులు,ఎం.గంగులప్ప, బి.వెంకటరెడ్డి, యస్. జవహర్ బాబు,కే.రమేష్ రెడ్డి,కె.సురేంద్రరెడ్డి,వి.ఇమామ్‌సాహెబ్,యస్. ఆజాద్ బాషా,వి.రాము,ఎం.డి.షఫీ,కే.బాలాజీ, ఓబులేసు, దుమ్ము.బాబు ,పి.మంజునాథ్, హబీబ్,సోమశేఖర్,బైజూ,రియాజ్, మనోహర్,గంగాధర్, చెన్నకేశవ తదితరులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా 139 మేడే ,కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేయాలి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి,రక్త తర్పణంతొ సాధించుకున్న 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి, కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలిప్రభుత్వ సంస్థలు ప్రవేటుపరం తగదు అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ తెలిపారు. సంపద సృష్టిలో భాగస్వామ్యం అయిన కార్మికులకు కార్పొరేట్ సంపద పునః పంపిణీ చేసి ఇవ్వాలని సిపిఐ సిపి నియోజకవర్గ కార్యదర్శి టీయల్ వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం139మేడే సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు అధ్యక్షతన సిపిఐ పీలేరు నియోజకవర్గం కార్యదర్శి టిఎల్ వెంకటేష్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేయడం జరిగింది సిపిఐ కార్యాలయం నుంచి కార్మికులు ర్యాలీగా మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం... కార్మికుల హక్కుల కాలరాసే 4 లేబర్ కోడ్స్ చట్టాలను వ్యతిరేకిస్తాం... అసంఘటిత హమాలీ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని... ఏఐటీయూసీ జిందాబాద్ అంటూ నినదిస్తూ కదం తొక్కుతూ షాదీ మహల్ వరకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా



టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో కార్మికుల పోరాటం ఫలితంగా 8 గం పనీ విధానంసాదించుకున్నందుకుప్రపంచవ్యాప్తంగా కులాలకు, మతాలకు,ప్రాంతాలకు అతీతంగా హిందూ, ముస్లిం క్రిస్టియన్ అనే తేడా లేకుండా కార్మికుల జరుపు కునే పండుగ మేడే అని గుర్తు చేశారు. దేశ ఐక్యతకు హామీనిచ్చే రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు దేశం విచ్చిన్నమైన పర్వాలేదు అధికారం శాశ్వతం కావాలని మొన్న వక్ఫ్ సవరణ చట్టం నిన్న ఉగ్రవాదం ప్రతి అంశాన్ని తనకు అనుకూలంగా వాడుకుంటున్న మోడీ ప్రశ్నించే గొంతుకులను అణచివేస్తున్నాడని అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చి కార్పొరెట్ల ఆదాని,అంబానీ లాంటి వారికి ఊడి గంగా మార్చివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలనురైల్వే,విమానయానం,పోర్టు,ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ ,విశాఖ ఉక్క సంస్థలున్నింటినీ ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రిచంద్రబాబునాయుడుమోడీవిధానాలను సంకనేత్తు కొని ఇటు ఉద్యోగులను అట ప్రజలను తీవ్ర ఇబ్బందు లకు గురి చేస్తున్నారనిఆరోపించారు. కార్మికులుపోరాడి సాధించుకున్న8గంటల పని విధానానికి స్వస్తిపలిగి తిరిగి 12 గంటలపనివిధానం తీసుకొచ్చేం దుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తహతలాడుతున్నాయనిఆరోపించారు. కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్స్ లోని కార్మి కులందరికీ సమాన పనికి సమాన వేతనాలుఅందిస్తామనిస్కీంకార్మికులందరికీకనీస వేతనాలు ఇస్తామని నమ్మపలికి కాలయాపన చేయడం తగదన్నారు. అసంఘ టిత రంగ హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐతో కూడినటువంటి సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలనిడిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఏఐటి యుసినియోజకవర్గకార్యదర్శినరసింహులునాయకురాలు యశోద, రెడ్డమ్మ,రవణమ్మ,నూర్జాన్, రాములమ్మ, పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి యువతే ఆశ, శ్వాస

### – జగన్ పాలనలో యువతకు పెద్దపీట – వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని కలసి పార్టీకి తోడుగా ఉంటామని స్పష్టం చేసిన రాయచోటి పట్టణం కొత్తపేట రామా పురానికి చెందిన యువత



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆశ, స్వాస యువతేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాంత్ రెడ్డి ని పట్టణంలోని కొత్తపేట రామాపురం, సరస్వతి నగర్, దూదేకులపల్లె, ఓం శాంతినగర్ బోర్డు ప్రాంతాలకు చెందిన యువత పెద్ద సంఖ్యలో శ్రీకాంత్ రెడ్డిని కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా వుంటామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని యువత గుర్తుకు చేసుకున్నారు. పట్టణంలో శాశ్వత త్రాగునీటి సమస్యను తీర్చారని, రింగ్ రోడ్డు, జిల్లా కేంద్రం ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి, ఆర్ టి సి బస్ స్టాండ్ విస్తరణ,మున్సిపల్ సభా భవనం,ఎంపిడిఓ కార్యాలయం, రైతు బజార్, డైట్ మున్సిపల్ పార్క్, నగర వనం, క్రికెట్ స్టేడియం, శిల్పారామం, రహదారుల అభివృద్ధి, పట్టణ సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు చేశారని యువత గుర్తుకు చేసుకున్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడా యని, మీ ముందు చూపుతో పిజి సెంటర్ కోసం, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ తదితర అభివృద్ధి పనులకు భూములను సేకరింపచేశారని, ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి టెండర్లు పిలిచినటువంటి పక్రియను పూర్తి చేసి నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించి ఉంటే యువతకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉండేవంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట యువకులు వాపోయారు. ముఖ్యంగా రాయచోటి పట్టణంలో శాంతి పూర్వకంగా, ఎటువంటి వివాదాలు లేకుండా, అభివృద్ధిలో పట్టణ రూపురేఖలను శ్రీకాంత్ రెడ్డి మార్చారని, అటువంటి పాలన అందించిన శ్రీకాంత్ రెడ్డికి మరోసారి గట్టిగా మద్దతుగా తాము నిలుస్తామంటూ ఆ యువత స్పష్టం చేసింది.

# మట్టి నమూనా సేకరణపై అవగాహన



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** జ్యోతి గ్రామ రైతులకుశాస్త్రీయసాగుపద్ధతులపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఎస్. వి. అగ్రికల్చరల్ కాలేజీ విద్యార్థినీలు గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకం (రావ్)క్రింద మట్టి నమూనా సేకరణ ( సాయిల్ శాంపిలింగ్) ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించి, దాని అవసరం, ప్రయోజనాలను వివరించారు. విద్యార్థినీలు ముందుగా పొలాల్లో వివిధ ప్రదేశాలనుంచి 15-20 సెం. మీ. లోతులో మట్టిని సేకరించారు. మొత్తం 8-10 ప్రదేశాల నుంచి మట్టి తీసుకొని సంచి పై పరిచి రాళ్ళు ను తొలగించి, సుమారు 500 గ్రాముల మట్టిని నమూనాగా తీసు కున్నారు. ఈ నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించి మట్టిలోని పోషకాలు, పీ హెచ్ స్థాయి, తేమ శాతంవంటివిషయాలుతెలుసుకోవచ్చని తెలిపారు."మట్టిపరీక్షద్వారారైతులు సరైన ఎరువులువేసుకోవచ్చు.ఇదిఖర్చులు తగ్గిం చడంతో పాటుదిగుబడిపెంచుతుంది", అని విద్యార్థినీలు వివరిం చారు. గ్రామ రైతులు విద్యార్థినీలసందేశాన్నిఆసక్తిగా ఆమోదించారు.

## బి.కొత్తకోట నగర పంచాయతీ మేనేజరుగా టి.రాము



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ మేనేజరుగా టి.రాముని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. హిందూపురం మున్సిపాలిటీలో కేటగిరి -4 కింద విధులు నిర్వర్తిస్తున్న ఆయనకు పదోన్నతి కల్పిస్తూ కేటగిరీ-3 కింద మేనేజరుగా నియమించారు.మేజర్ పంచాయతీగా ఉన్న బి.కొత్తకోటను నగర పంచాయతీగా అప్ గ్రేడ్ చేసినప్పటి నుండి క్రమంగా అభివృద్ధి పథంలో పయనిస్తోంది.ఇప్పటికే పలువురు కమిషనర్లు మారగా ప్రస్తుతం జీవి పల్లవి కమిషనరుగా కొనసాగుతోంది.ఇదే క్రమంలో నగర పంచాయతీకి మేనేజర్ నియమించడం అభివృద్ధికి సంకేతమని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. నగర పంచాయతీ మేనేజర్‌గా నియమితమైన మేనేజర్ టి.రాము మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో బి.కొత్తకోట నగర పంచాయతీ మేనేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్నట్లు ఫోన్‌లో తెలిపారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**వీరబల్లి మేజర్ న్యూస్ :** చట్టాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వీరబల్లి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మోహన్ నాయక్, ఎంపీడీవో నూర్జహాన్ డివిఎంసి సభ్యులు వెంకటరమణ లు సూచించారు. బుధవారం వీరబల్లి మండలం దిగువరాచపల్లి గ్రామ పంచాయతీలోని పెద్దహరిజనవాడలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. చట్టాల పై అవగాహన కలిగి ఉండటంతోపాటు సమస్యల పై స్పందించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవిన్యూ శాఖ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు.గ్రామాలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు. గ్రామాల్లో ఒకరికొకరు కలిసికట్టుగా జీవనం సాగించాలని గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని గ్రామస్థులకు ఎస్ఐ మోహన్ నాయక్ సూచించారు.మండలంలో ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ లు పైన దాడులు బెదిరింపులు జరిగి ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరగకపోతే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్సీ ఎస్టీల సమస్యలపై కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేటట్లు చూస్తామని ఎస్సీ ఎస్టీల పట్ల కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అధిక ప్రాధాన్యత తీసుకుంటుందని అన్నమయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్ఓ నరసింహులు, పంచాయతీ సెక్రెటరీ సంజీవరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోళ్ళ సురేంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు ఏఎన్ఎంలకు డిజిటల్ బీపీ యంత్రాల పంపిణీ

### – యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని బి.కొత్తకోట ,పెద్దతిప్ప సముద్రం మండలాలలో పనిచేస్తున్న సహాయక నర్సు మిడ్‌వైవ్స్ (ఏఎన్ఎం)లకు జిటల్ బ్లడ్ ప్రెజర్ (బీపీ) యంత్రాలను నేడు అనగా శుక్రవారం పీటీఎం ప్రభుత్వ ఆసుపత్రి నందు పంపిణీ చేయనున్నట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్ఎంలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పనిచేసే ముందస్తు ఆరోగ్య కార్యకర్తలు.వీరు సాధారణంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాల కిందపని చేస్తారన్నారు.డిజిటల్‌బీపీ మానిటర్ల ను ఏఎన్ఎంలకు ఇవ్వడం వల్ల హైపర్ టెన్షన్‌ను తొందరగా గుర్తించడం మరియు పర్య వేక్షించడం సులభమవుతుం దన్నారు. ముఖ్యంగా గర్భ వతులు, వృద్ధులు మరియు దీర్ఘకాలికవ్యాధులు ఉన్న వారిలో బీపిని గుర్తిం చడంలో సులభతరం అవుతుం దన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా అన్ని రకాల సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని,ప్రజలకు ఎటు వంటి సహాయ,సహకారాలు అవసరమున్నా తమ ఫౌండేషన్ ను సంప్రదించాలన్నారు.

## గంగమ్మ తల్లికి వజ్రాల హారాని సమర్పించిన ప్రముఖ పారిశ్రామికవేత్త విశ్వేశ్వర నాయుడు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరులో వైభవంగా శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నారు. ఈ జాతరను పురస్కరించుకునిగ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి విగ్రహానికి పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు కుటుంబ సమేతంగా వజ్రాలహారాన్ని సమర్పించారు. ముందుగా విశ్వేశ్వర నాయుడు స్వగృహం నందు పోతుకుండకు పూజల నిర్వహించి అక్కడినుండి మేళ తాళాలతో బాణ సంచాలు పేలుస్తూ గంగమ్మ జాతర నిర్వహిస్తున్న పాత బజారు వీధి లోని గంగమ్మ గుడి వరకు నడుచుకుంటూ వెళ్లి హారాన్ని గంగమ్మ తల్లి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ హారాన్ని రేపు ఉదయం మే 1వ తేదీ గురువారం గంగమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతి స్తంభించిన తర్వాత హారాన్ని తల్లికి అలంకరిస్తామని కమిటీ సభ్యులు తెలియజేశారు.అలాగేపారిశ్రామికవేత్తమాచినేనివిశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ నేను పుట్టినప్పటి నుండి నా బాల్య జీవనమంతా గంగమ్మ గుడి వీధిలోనే కొనసాగించానని అక్కడినుండే ఆ తల్లి యొక్క ఆశీస్సులతో, కృపతో ఎదుగుతూ వచ్చారని ఇప్పుడు ఈ స్థాయికి వచ్చిన నేను ఏదో ఒకటి చేయాలని మనసులో సంకల్పించుకుని ఈ హారాన్ని గంగమ్మ తెలియజేశారు తల్లికి సమర్పిస్తున్నానని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా ఆ తల్లి యొక్క ఆశీస్సులు రైల్వే కోడూరు పట్టణ ప్రజలుకు చుట్టుపక్కల గ్రామ ప్రజలకు తన కుటుంబానికి ఎల్లవేళలా అమ్మవారి దీవెనలు ఉండాలని కోరుతున్నట్లు ఆయన ఆకాంక్షించారు.

# ప్రజాసేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** తాటికుంటపల్లి గ్రామపంచాయతీ లో అట్టహాసంగా ప్రారంభమైన పెన్షన్ కార్యక్రమం ప్రారంభమైంది.పెన్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం బానుగోపాల్ రాజుపాల్గొన్నారు.ఈసందర్భంగామండల తెదేపా అధ్యక్షులు బానుగోపాల్ రాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన -ఎన్టీఆర్ భరోసా -సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమం తాటికుంటపల్లి గ్రామపంచాయతీలోని వివిధ గ్రామాలలో సచివాలయ సిబ్బంది తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ అట్టహాసంగా నిర్వహిం చడం జరిగింది. పించను ఇంటికి రాదు అని తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ వాళ్లు ముక్కున వేలేసుకునే విధంగా తెలుగు దేశం నాయకులు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది చేత పింఛనుదారులను లబ్ధిదారుల తలుపు తట్టి పెన్షన్ అందివ్వడం ఒక్క మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుంద న్నారు. 3000 వస్తున్నపింఛను ఏకంగా 7000 మరియు వికలాంగులకు 6000 వివిధ రకాల జబ్బులతో బాధపడే వారికి 10000 పూర్తి అంగవైకల్యం ఉన్నవారికి 15000 రూపాయలు రావడంతో, పింఛను అందుకునేవారు ఆనందంతో ఉప్పొంగిపోతూ చంద్రబాబు నాయుడు పది కాలాలు చల్లగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఉన్నత స్థానానికి పరుగులు పెట్టించాలని కోరుకుంటూ హర్షతి రేఖాలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ప్రజలు తెలియజేస్తున్నారనివారుఅన్నారు.తెలుగుదేశం పార్టీ తాటికుంటపల్లి గ్రామ అధ్యక్షులు ఎం భాస్కరరాజు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దుర్గం ఆంజనేయులు, మైనార్టీ నాయకులు దస్తగిరి సాహెబ్, తెలుగుదేశం పార్టీ యువనాయకులుమహేష్.జయరామ్ రాజు, మధుసూదన రాజు,రెడ్డి భాష, నాగప్ప నాయుడు, వీరామృత నాయుడు, సచివాల య ఆఫీసర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల మూడు రోడ్ల కూడలిలో భగత్ సింగ్ ఆటో యూనియన్ ఏ యు టి సి, అంబేద్కర్ ఆటో యూనియన్, పాతకోట ఆటో కార్మికులు కలిసి మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్, ములకలచెరువు తహసిల్దార్ ప్రదీప్, తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతల సాయినాథ్, తంబళ్లపల్లె నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఏ యు టి సి డిప్యూటీ సెక్రటరీ సలీం భాష, జెండా ఆవిష్కరణ చేశారు. తదుపరి మూడు రోడ్ల కోడలి నందు భగత్ సింగ్ ఆటో యూనియన్ కార్మికులు మరియు పాతకోట అంబేద్కర్ ఆటో



యూనియన్ కార్మికులు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ములకలచెరువు సీఐ, తహసిల్దార్, తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన ఇన్చార్జి పోతుల సాయినాథ్, భారత కమ్యూనిస్టు పార్టీ అంజనప్ప పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి అంజనప్ప మేడేను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ యు టి సి అనుబంధ కార్మిక సంఘాలు ఏకమై మే ఒకటవ తారీఖున మేడే కార్యక్రమాన్ని జరుపుకొనుటలో భాగంగా అన్ని కార్మిక సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ ములకలచెరువు మండలంలో ఆటో కార్మికులు, భవననిర్మాణకార్మికులు, పెయింటర్స్, కార్పెంటర్స్, పంచాయతీ కార్మికులు, హమాలీలు, అన్ని కార్మిక సంఘాలు యూనియన్లు ఏర్పరచుకొని వారి వారి హక్కుల కోసం పోరాటం చేయుట అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తంబళ్లపల్లి ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, రాము, ఆటో యూనియన్ నాయకులు, మహబూబ్ బాషా, ఖాదర్ బాషా, బయన్న, రమణ, సైదులు, ఖాసిం, కౌలు రైతుల సంఘం చౌడప్ప యాదవ్, మహిళా సంఘం శంకరమ్మ, శోభ, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో కార్మిక హక్కులను సాధించుకోవాలి

**– ఐటియుసి ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ – మదనపల్లి డివిజన్ కన్వినర్ గొంగడి కృష్ణమూర్తి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కార్మికులందరు ఐక్యంగా హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని ఐటియుసి మదనపల్లి డివిజన్ కన్వినర్ జి.కృష్ణమూర్తి పిలుపునిచ్చారు.గురువారం మదనపల్లి సర్వజన ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో ఐటియుసి ఆధ్వర్యంలో సీనియర్ కామ్రేడ్ మౌలాలితో కలసి ఎర్రజెండా ఆవిష్కరించి ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఆసుపత్రి సిబ్బంది,కార్మికులతో కలసి నినాదాలు చేశారు.అనంతరం కార్మికులు ఉదయం అల్పాహారం పంపిణి చేశారు.ఈ సందర్బంగా జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ 1886 అమెరికా చికాగో నగరంలో కార్మికులు శ్రమజీవులు,బానిసత్వానికి దోపిడీకి వ్యతిరేకంగా,ఎనిమిది గంటల పనికోసం పోరాడి అమరవీరుల త్యాగంతో ఏర్పడింది మేడే అని గుర్తుచేశారు.పెట్టుబడి దారి విధానాలలో కార్మికుల శ్రమ దోపిడి కొనసాగుతొందని ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ విధానాలను తీసుకువచ్చి కార్మికుల హక్కులు కాలరాస్తు పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు కోడ్ లుగా మార్చారని ఆరోపించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,అందులో భాగంగానే 12 గంటల పని చట్టాన్ని చేస్తున్నారని దాన్ని ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి,సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సూపర్ వైజర్ మాలతి మాట్లాడుతూ కార్మిక కుటుంబ సభ్యులందరికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైడ్స్ అధ్యక్షులు అబూ బక్కర్ సిద్దిక్,సూపర్ వైజర్ గిరిబాబు,శానిటేషన్ వర్కర్స్ సూరి,పార్వతి,అలివేలు,రేణుక,సెక్యూరిటీ సిబ్బంది రెడ్డెప్ప,తులసి రమణ,ఈశ్వరయ్య,చలపతి,గజపతి,జి.చంద్ర శేఖర్, ఇస్మాయిల్,వెంకటాద్రితోపాటు కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బయ్య జన్మదిన వేడుకలు

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:**
విద్యా ప్రదాత, పేద విద్యార్థుల ఆశాజ్యోతి, యజ్ఞ యాగ ఆలయాల జీర్ణోద్ధారకుడు శ్రీ సాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ కే.పి.వి. సుబ్బయ్య జన్మదిన వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. సుధాకర్ రెడ్డి ,ప్రిన్సిపాల్ డాక్టర్ బాలాజీ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. . ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి లో ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి



ఎంతో మంది పేద విద్యార్థినీ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపి, ఎన్నో కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన నిగర్వి నిరాడంబరుడు అయిన కరస్పాండెంట్ శ్రీ కె.పి.వి సుబ్బయ్య గారు,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తన పుట్టినరోజు సందర్భంగా రాయచోటి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలోని వృద్ధులకు, రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. శ్రీ సాయి విద్యాసంస్థలలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు వస్త్రాలను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి . బాలాజీ,వివిధవిభాగాలఅధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ములకలచెరువు, పెద్దతిప్పసముద్రం, బీ కొత్తకోట,కురబలకోట మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం లో పింఛన్లను పంపిణీ చేసిన తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి మరియు అధికార సిబ్బంది స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కలసి ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్పన రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు మన ప్రభుత్వంలో ప్రజాపక్షంగా పనులు జరుగుతున్నాయి ఇక మీదట కూడా ఇలానే ప్రజల పక్షంగా వారికి ఏ సమస్య కూడా తలెత్తకుండా ముందుగానే గ్రహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో వాటిని తీర్చి మన్ననలు పొందాలని నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేద్దామని మనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలగా తోడ్పాటును అందజేస్తారని ప్రజాసంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు అందుతున్నాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హరి నారాయణ ,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు , సర్పంచ్ కేశవరెడ్డి ఎక్స్ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సురేంద్ర వైజి, ,మార్కిరి ఆంజనేయ రెడ్డి, జాన్ సీనా , రమణప్ప ఎర్రం రెడ్డి, రషీద్, బబ్లు, చంద్రశేఖర్, శ్రీనివాసులు, వెంకటరమణ, రామానుజులు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెల్లవారకముందే లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా

**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న చమర్తి**

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** ఒకటవ తారీఖు తెల్లవారకముందు పెన్షన్ లబ్ధిదారు లకు ఎన్టీఆర్ భరోసా లభిస్తుందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం నెల నెల ఒకటవ తారీఖున మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట టౌన్ సాతుపల్లి వీధిలో పాల్గొన్న రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు. రాజంపేట మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.



# జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం కోర్లకుంట గ్రామ పంచాయతీలో జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్,ఓబుళవారిపల్లి మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ల శంకరమ్మా కుటుంబంనికి సీఎం సహాయనిధి క్రింద 127000 రూపాయలు, పోలినరస రెడ్డి వారి కుటుంబనికి 170414 రూపాయలు చేక్ లు పంపిణీ చేయడం జరిగింది,ఇందుకు గాను సీఎం నారా చంద్రబాబు నాయుడుకి,రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎంపీ పురందేశ్వరికి ,జిల్లా అధ్యక్షులుకీ ధన్యవాదములు తెలిపారు. ఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి,తోట శ్రీనివాసులు ,బాలాజీ,రామకృష్ణ రెడ్డి,రవీంద్ర రెడ్డి,శివ,వేణుగోపాల్‌రెడ్డి,చిన్నరెడ్డయ్య,అనిల్, పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, నరసారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

## బస్సు షెల్టర్ పనులను పరిశీలించిన ఎంపీ మిథున్ రెడ్డి

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపం చాయతీ బైపాస్ నందు గారాలమడుగు గ్రామపంచాయతీ రెండు గ్రామపంచాయతీ సరిహద్దు నందు నిర్మిస్తున్న నూతన బస్సు షెల్టర్ ని పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పనులు పరిశీలించడం జరిగినది. బస్సు షెల్టర్ ఆధునికరణంగా నిర్మించవలెనని మరియు కావలసిన అన్ని నిధులు ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్దా వెంకటసుబ్బారెడ్డి పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటీ శ్రీనివాసులు రెడ్డి, గారాల మడుగు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కుమార్ రెడ్డి బోగా పార్థసారథి ,సుదర్శన్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, రాంబాబు, కొత్తపేట అనమల వెంకటేశు పలువురు వైసీపీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.



## మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్లుకు వ్యతిరేకంగా పోరాడాలలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పిలుపు




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్లు కు వ్యతిరేకంగా, పోరాడాలని సిఐటియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం గురువారం రైల్వే కోడూరులో, సిఐటియు ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద, జరిగిన సమావేశంలో పిలుపునిచ్చారు. మొదట ఎన్జీవో సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి రవి వర్మ, సిఐటియు జెండాను ఆవిష్కరించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ, అమెరికా చికాగో నగరంలో 1886 సంవత్సరం, ఎనిమిది గంటల పని 8 గంటల నిద్ర, 8 గంటలు విశ్రాంతి, కోసం సమ్మె చేసేసారని, ఆ పోరాటంలో నలుగురు కార్మికులు పోలీస్ కాల్పులు మృతి చెందారని, దానికి నిరసనగా నాలుగో తేదీ హే మార్కెట్ వద్ద బహిరంగ సభ జరిగిందని, ఆ బహిరంగ సభ పై, పెట్టుబడుదారుల కుట్రతో, బాంబు విసిరి ఒక పోలీసు మృతి చెందారని, మరో 8 మంది కార్మికులు మృతి చెందారు. దీనికి బాధ్యులు చేస్తూ 7 మంది కార్మిక నాయకులను ఉరిశిక్ష వేశారన్నారు. వారి త్యాగ ఫలితమే నేడు మనం జరుపుకున్న మేడే అన్నారు. కార్మికుల యొక్క రక్తంతో ఏర్పడింది ఎర్రజెండా అన్నారు. పెట్టుబడుదారుల లాభాల కోసం, నేడు భారతదేశంలో. బ్రిటిష్ వారు నుంచి కార్మికులు పోరాటం చేసి, సాధించుకున్న కార్మిక హక్కులను, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడలుగా మార్చారన్నారు. ఎనిమిది గంటల పనిని, 12 గంటలకు పెంచారు అన్నారు. వారానికి 45 గంటల పని చేయాల్సి ఉండగా, 72 గంటలు90గంటలుపనిచేయాలని పెట్టుబడుదారులు పిలిపిస్తున్నారన్నారు. అవుట్ సోర్స్, కాంట్రాక్టు, పిక్షుడు టర్మ్ ఎంప్లాయిస్, గౌరవ వేతనం స్కీం వర్కర్ల పేరుతో, దోపిడి, ఎట్టి చాకిరీ చేస్తున్నార న్నారు. కనీస వేతనాలు చట్టం, కనుమరు గవుతుందన్నారు. కనీసం సంగం పెట్టుకునే హక్కు లేకుండా చేస్తున్నారన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా లేబర్ కోడలు మార్చారన్నారు. ఈ మే డే స్ఫూర్తితో, లేబర్ కో డులు కు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆహ్వానితులుగా విచ్చేసిన ఏపీఎండిసీ, జేఏసీ కన్వీనర్, ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ, మే డే ప్రపంచ వ్యాప్తంగా కుల మతాలకతీతంగా, శ్రమజీవులందరూ కార్మికులు కర్షకులు, పని గంటల కోసం, కార్మికుల హక్కుల కోసం, జరుపుకునే ఏకైక పండగ అన్నారు. మోటార్ ట్రాన్స్పోర్ట్, చట్టం సవరణవల్ల, డ్రైవర్లకు ప్రమాదకరం, అన్నారు. లేబర్ కోడ్లు ల వల్ల ఉద్యోగులు ,కార్మికులు హక్కుల కోల్పోతారన్నారు. పిఎఫ్ గ్రాడ్యూటీ, ఈ ఎస్ఐ, బోనస్ హక్కులు కోల్పోతారన్నారు. రెగ్యులర్ కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగానూ, అధిక ధరలకు వ్యతిరేకంగానూ, లౌకిక రాజ్యాంగ పరిరక్షణకోసంపోరాడాలని పిలుపు నిచ్చారు. ఎన్జీవో సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి రవివర్మమాట్లాడుతూ,ఉద్యోగులు కార్మికులు, హక్కుల కోసం, సమస్యల పైన కలిసి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,సిఐటియు,మండల ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సహాయ కార్యదర్శి, ఐకెపి, నగిరిపాటి, ఆనందో, విద్యుత్ కాంట్రాక్టర్కర్ వర్కర్స్ యూనియన్ నాయకులు, శ్రీ వేణు, అంకయ్య, వీఆర్ఏ గ్రామ సేవకుల సంఘం, నాయకులు, బలరాం,నాగరాజు, ఏపీఎండిసీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, బొజ్జ శివయ్య,బిల్డింగ్ వర్కర్స్ నాయకులు, నవీన్, రాజేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు , లతీఫ్, వెంకటస్వామి, గోపి, కేశవులు, గోవర్ధన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి

– మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డీ సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించి ఏర్పాటు చేసిన కార్మిక బోర్డు పునరుద్ధరణ చేసి సిఎం చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షాన నిలబడాలని,అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఎస్.రెడ్డీ సాహెబ్ విజ్ఞప్తి చేశారు.మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొమటివానిచెరువు సమీపంలోని మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద అధ్యక్షులు జె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మదనపల్లె జూనియర్ సివిల్ జడ్జి జె.కీర్తన,లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్,సిపిఐ నాయకులు మురళి, గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అయిన ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ నాటి కార్మికుల పోరాట ఫలితమే మే డే అన్నారు.కార్మిక సంక్షేమ బోర్డును గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.గతంలో ప్రతిపక్ష నేతగా నేటి సిఎం చంద్రబాబునాయుడు కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు పైన పోరాటం చేసి,తాము అధికారంలోకి వస్తే తిరిగి ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చి నేడు అలసత్వం చేయడం సరికాదన్నారు.నాటి ప్రతిపక్ష నేత నేటి సిఎం చంద్రబాబునాయుడు తాము అధికారంలోకి వస్తే వెంటనే కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామి నెరవేర్చాలని కోరారు.కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి వెంటానే నిధులు విడుదల చేయాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులకు సొంత భవనం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని,సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె బిల్డింగ్ వర్కర్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి రమణ,మోదీన్ బాష,రామాంజులు, పి.వెంకటరమణ, అమరనాథ్, ఏ.శ్రీనివాసులు, నారాయణస్వామి, నారాయణ,రామకృష్ణ తోపాటు పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్, కార్పెంటర్,రాడ్ బెండర్స్, సెంట్రింగ్, టైల్స్,గ్రానైట్,శానిటరీ,ఎలక్ట్రికల్, వెల్డింగ్,పిఓపి అనుభంద అసోసియేషన్ల కార్మికులు మే డే వేడుకలో పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పునరుద్ధరణకు మే డే స్ఫూర్తితో పోరాటాలే శరణ్యం

– మే డే సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపు – మదనపల్లి పట్టణంలో సీఐటీయూ భారీ ప్రదర్శన



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నాడు కార్మిక వర్గం పోరాడి ప్రాణత్యాగం చేసి 8 గంటల పనిదినం మొదలుకొని అనేక హక్కులు సాధించుకుంటే నేడున్న బీజేపీ పాలకులు కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తున్నారని,మేడే స్ఫూర్తితో హక్కుల పునరుద్దరణ కోసం కార్మిక,కర్షక మైత్రితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మదనపల్లి పట్టణంలోని సిటియం రోడ్డు నందు గ్రంధాలయం గ్రౌండ్ నందు సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో మే డే సభ జరిగింది.ఈ సభలో ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.ముందుగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక కదిరి రోడ్డులోని భాగ్యలక్ష్మి మిషన్ నుండి ప్రారంభం అయిన కార్మిక ప్రదర్శన మల్లిఖార్జున సర్కిల్,బెంగళూరు బస్టాండ్, అప్పారావు వీధి,నెహ్రూ బజార్,చిత్తూరు బస్టాండ్, సుందరయ్య సర్కిల్,సిటియం రోడ్డు గుండా గొల్లపల్లి సర్కిల్ లో ఉన్న గ్రంధాలయం గ్రౌండ్ చేరుకుంది.మేడే వర్ధిల్లాలి,లేబర్ కోడ్లు రద్దు చేయాలి,కార్మిక చట్టాలు పునరుద్దరించాలి,మతోన్మాదాన్ని తరిమికొడదాం,ఉగ్రవాదాన్ని అంతం చెయ్యాలంటూ కార్మికులు ప్రదర్శన ఆద్యంతం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అనంతరం హమాలీ యూనియన్ నాయకులు రమణ రావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు,సీఐటీయూ జిల్లా కోశాధికారి టి.హరింద్రనాథ్ శర్మ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, నాయకురాలు మధురవాణి,మున్సిపల్ యూనియన్ నాయకులు రామకృష్ణ, ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి తదితరులు మాట్లాడు తూ అమెరికా పెట్టుబడి దారి దేశంలో కార్మిక వర్గం తిరగబడి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించడం జరిగిందన్నారు.ఈ పోరాటంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని,రక్తపు మడుగులో తడిసిన జెండానే ఎర్ర జెండా అని అన్నారు.ఎర్ర జెండా అన్ని దేశాల్లో ఉందన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన కార్మిక హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు.కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్ విధానం ఉందని విమర్శించారు.వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సభలో ముందుగా ప్రముఖ న్యాయవాది సోమశేఖర్ కుమార్తెలు స్నేహలత,స్వ చ్ఛలతల నృత్యం,అంగన్వాడీ బృందం ప్రదర్శించిన నాటకం,హమాలీ కార్మికులు వేసిన డాన్స్ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించాయి.ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు కాయకర్తలు పాల్గొన్నారు.